209) ముఖారి

ప॥ వెలుపల వెదికితే వెస నాత్మ గనునా । పలుమారు నిదే యభ్యాసము గావలెను ॥

చ॥ యిన్ని చింతలు మఱచి యింద్రియాల గుదియించి । పన్నివుండినహృదయపద్మమందును ।
యెన్న నంగుష్ఠమాత్రపుటీశ్వరుపాదాలకింద । తన్న నుణుమాత్రముగ దలచగవలెను ॥

చ॥ పలుదేహపుగాళ్ళ బరువులు వారక । బలుదేహపుటింటిలోపల చొచ్చి ।
చలివేడి బొరలక సర్వేశుపాదాలకింద । తలకొన్నదన్ను దానె తలచగవలెను ।

చ॥ కైకొన్నభక్తితో నిక్కపుశరణాగతితో । చేకొని విన్నపములు చేసుకొంటాను ।
యేకాంతాన శ్రీవేంకటేశుపాదాలకింద । దాకొని తన్ను దానే తలచగవలెను ॥